పత్రికాప్రకటనః 1 రాజమహేంద్రవరం, 14 జూలై, 2018

మొక్కలునాటు కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాద్యత తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖామాత్యులు శ్రీ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారంనాడు రాజానగరం మండలం దినాన్‌చెరువు గ్రామం డి.బి.వి.రాజు టౌన్ షిప్‌లో జరిగిన 69వ వనమహోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగాపాల్గోన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణభాద్యత ఉందని అన్నారు. ప్రభుత్వం గత 4సంవత్సరాలనుండి వనం -మనం కార్యక్రమంద్వారా మొక్కలునాటే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినట్లు అన్నారు. విద్యార్థిదశనుండి మొక్కలునాటే అలవాటును పిల్లలకు నేర్పాలని ఆయన అన్నారు. భవిష్యత్తుతరాలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే వనసంపద ఎంతైన అవసరంవుందని అన్నారు. రాష్ట్రంలో 23శాతం భూవిస్తర్ణంలో అడవులు ఉండగా తూర్పుగోదావరి జిల్లాలో మాత్రం భూవిస్తర్ణంలో 44శాతం అడవులు వున్నాయని అన్నారు. దానికి కారణం తూర్పుగోదావరి జిల్లాలో ఏజన్సీప్రాంతాలలో అడవులు ఉండడం, ప్రభుత్వం నర్సరీలకు విధ్యుత్ రాయితీలతోపాటు నీటి సరఫరా, కోససీమప్రాంతాలలో కొబ్బరిచెట్లు పెంచడంవలన సాధ్యమైందని అన్నారు. కోసనసీమప్రాంతాలలో కొబ్బరిచెట్లు పెంపకంవలన ఆకుటుంబాలకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. ప్రభుత్వం పండ్లతోటల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మొక్కలునాటే కార్యక్రమంలో జిల్లా మహాత్మగాంధీ ఉపాధిహామీ పథకంలో కూడా పండ్లు మరియు పూలతోటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రభుత్వపరమైన సంస్థలలోను విద్యాసంస్థలలోను మొక్కలను విరివిగా నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రియల్□ ఏస్టేట్ గురించిమాట్లాడుతూ వాటి అంతర్గత రోడ్లుప్రక్కన మొక్కలు నాటాలని అన్నారు.

రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పుష్కరాలసమయంలో రాజమండ్రి వచ్చినప్పుడు ఎయిర్ పోర్టు రహదారితోపాటు ఎయిర్ పోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటవలసినదిగా ఆదేశించారని దానికి అనుగుణంగా మొక్కలను నాటడంతోపాటు సంరక్షించడం జరిగిందని అన్నారు. నేడు ఎయిర్ పోర్టు ప్రాంతంలో మొక్కలతో ఆహ్లదకరమైన వాతావరణం వుందని అన్నారు. ఇండ్లు కట్టుకునే ప్రతిఒక్కరూ తమ ఇండ్ల ప్రాంగణంలో మొక్కలు నాటుకోవాలని అదేవిధంగా పుట్టినరోజున మరియు పెండ్లిరోజునకూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అలవాటుచేసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80లక్షలు నాటే కార్యక్రమం ఈనాడు చేపట్టబడిందని అన్నారు. ఈరోజు పెద్దాపురంలో 1000మొక్కలునాటడమే కాకుండా వాటికి టీగార్డులను సమకూర్చి వాటికి నీరు పెట్టడానికి స్వయం ఖర్చులతో చర్యలు తీసుకున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలియచేసారు. గతంలో అమలాపురంలో 500మొక్కలు నాటానని అవిఇప్పుడు బాగా పెరిగాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణకూడా అలవరుచుకోవాలని అన్నారు. సెల్‌ఫోన్‌లు దుర్వినియోగంచేయరాదని హితవు చెప్పారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ననం-మనం కార్యక్రమంద్వారా మొక్కలునాటే కార్యక్రమాన్ని గ్రామస్థాయినుండి రాష్ట్రస్థాయివరకు పండుగస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జలసంపద వనసంరక్షణకు రాష్ట్రప్రభుత్వం నీరు-చెట్టు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ప్రతివిద్యార్థికి మొక్కలునాటే కార్యక్రమం గురించి అవగాహనకల్పిస్తే వారు వారితల్లిదండ్రులతో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గోంటారని తెలిపారు.

రాజానగరం శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ మొక్కలపై ప్రజలలో మమకారం పెంపొందించాలని అన్నారు. నేడు సమాజం ధనంమీదే దృష్టిపెట్టి చెట్లుసైతం నాశనంచేస్తున్నారని అన్నారు. చెట్లులేకపోతే ప్రాణవాయువు ఉండదని అన్నారు. ప్రస్తుతం గాలిలో ఆక్సిజన్ శాతం 60నుండి 70శాతం మాత్రమే ఉందని అన్నారు. తూర్పుగోదావరిజిల్లాలో ఏజన్సీప్రాంతంలో అడవులు ఉండడంవలన చాలావరకు ఉపయోగం జరుగుతుందని అన్నారు.

శాసనమండలి సభ్యులు చిక్కాలరామచంద్రరావు మాట్లాడుతూ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ గ్రీనరిలో మొదటి 5స్థానాలలో ఉందని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి గ్రీనరిని 2029 సంవత్సరానికి 50శాతం పెంచేవిధంగా కృషిచేస్తున్నారని అన్నారు.

జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ తూర్పుగోదావరిజిల్లాలో ప్రస్తుతం అడవులుశాతం 40 శాతం ఉందని దానిని 50శాతంపెంచడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. తూర్పుగోదావరిజిల్లాలో 300 కిలోమీటర్లు పొడవు రహదారివెంబడి మొక్కలునాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పోలవరం లే అవుట్లలో పెద్దచెట్లు నరకకుండా తగుచర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లాపరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ వాతవరణ కాలుష్యం చెట్లు నరకడంవలన వస్తుందని అన్నారు కాబట్టి బాల్యదశనుండి మొక్కలునాటే కార్యక్రమంచేపట్టాలని అన్నారు. రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ 5కోట్లమంది ప్రజలు తలుచుకుంటే సాధించనది ఏదిలేదని అన్నారు. ప్రకృతిలో వివిధ వైవిధ్యరకాలైన మొక్కలు వున్నాయని వాటిని నాశనంచేస్తే జీవన మనుగడకే ప్రమాదం వస్తుందని అన్నారు. ఏదోక శుభకార్యంలో మొక్కలు నాటాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్లబుచ్చయ్యచౌదరి, గుడాచైర్మన్ గన్నికృష్ణ, మాజీ శాసనమండలి సభ్యులు చైతన్యరాజు, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ కుమార్ గాంధీ, సబ్ కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ, అర్బన్ జిల్లా యస్.పి. శ్రీమతి బి.రాజకుమారి, డి.యఫ్.వో డాక్టర్ నందిని సలారియా, టి.శ్రీనివాస్, డి.ఇ.వో యస్.అబ్రహం తదితరశాఖల అధికారులు,విద్యార్థిని విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంతకముందు డి.బి.వి. రాజు టౌన్ షిప్ నందు ఏర్పాటుచేసిన వనం-మనం కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆయనతోపాటు ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు అనంతరం అటవీశాఖ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

.... సహాయ సంచాలకులు,రాష్ట్ర సమాచార కేంద్రం,రాజమహేంద్రవరం వారిచే జారీచేయడమైనది....

పత్రికాప్రకటనః రాజమహేంద్రవరం 14 జూలై, 2018

లోక్ అధాలత్‌లను సద్వినియోగంచేసుకోవాలి ః జస్టిస్ యన్ తుకారామ్‌జీ

శనివారంనాడు రాజమహేంద్రవరం జిల్లాకోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికారసంస్థ భవనంలో జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సేసన్స్ జడ్జి శ్రీ యన్.తుకారామ్‌జీ ఆధ్వర్యంలో డి.యల్. యస్.ఏ సెక్రటరీ శ్రీ వి.బి.యస్. శ్రీనివాసరావు వివిధ కేసులలో లోక్ అధాలత్ నిర్వహించారు. పెండింగ్‌లో వున్న కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని తుకారామ్‌జీ సూచించారు. ఈ లోక్ అధాలత్‌లో ఫస్టుబెంచి మొదటి అదనపు జిల్లా జడ్జి సి.హెచ్.కిషోర్ కుమార్, యం.వి.ఒ.పి కేసులు మోటారు వెహికల్ ప్రమాదాలకేసులు పరిష్కరించగా అడ్వకేట్ మెంబర్ యం. పద్మజ్యోతి గా వ్యవహరించారు. రెండవబెంచిలో సివిల్ కేసులు, పి.యల్.సి ,బి.యస్.యన్.యల్ మరియు బ్యాంకుకేసులు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి యం.రామకృష్ణంరాజు నిర్వహించగా అడ్వకేట్ శ్రీలలిత అడ్వకేట్ మెంబర్‌గా వ్యవహారించారు. మూడవబెంచిలో క్రిమినల్ కేసులను, ఎక్సైజ్ కేసులను ఫస్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కె.రత్నప్రసాద్ కేసులు పరిష్కరించగా జి.వి.యస్.యస్.కుమారి అడ్వకేట్ మెంబర్‌గా వ్యవహారించారు. 5వ అడిషనల్ జడ్జి శ్రీమతి కె.శ్యామాలాదేవి వివిధ కేసులను పరిష్కరదిశగా కృషిచేసారు.